క్లుప్తంగా

పేదలకు వస్త్రదానం



వస్త్రదానం చేస్తున్న నర్తు రామారావు

కవిటి: మండలంలోని కొత్తపుట్టుగ కేంద్రంగా సేవలందిస్తున్న నర్తు రామారావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కొత్తపుట్టుగలో పేదలకు వస్త్రదానం, బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం చేపట్టారు. ట్రస్టు అధ్యక్షుడు, ఏపీ జీఅండ్‌బీ కార్పొరేషన్ చైర్మన్ నర్తు రామారావు, మాజీ ఎంపీపీ నర్తు చామంతి ఆధ్వర్యంలో 100మంది వృద్ధులు, మహిళలు, వితంతువులకు అందజేశారు. పేదలకు సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు.

డయాలసిస్ పెన్షన్ మంజూరు

కవిటి: మండలంలోని బొరివంకకు చెందిన బల్లెడ సూర్యం కిడ్నీవ్యాధితో బాధపడుతూ ప్రస్తుతం డయాలసిస్ చేయించుకుంటున్నారు. దీంతో ప్రభుత్వం అతనికి నూతనంగా మంజూరు చేసిన డయాలసిస్ పెన్షన్ రూ. 10,000 లను సర్పంచ్ బెందాళం శ్రీరాంప్రసాద్, ఎంపీటీసీ సభ్యుడు దుద్ది సతీష్‌లు బుధవారం అందజేశారు. జిల్లా వలంటీర్ల సంఘం అధ్యక్షుడు మద్దిలి కాళిదాసు పాల్గొన్నారు.

భోజనశాల ప్రారంభం

సంతబొమ్మాళి: మండలంలోని ఎం.సున్నాపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రుల ఆర్థిక సాయంతో ఏర్పాటు చేసిన భోజన శాలను ఎంఈవో చిన్నవాడు బుధవారం ప్రారంభించారు. అలాగే అర్జాల చిరంజీవులు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు అర్జాల తేజారావు పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన విగ్రహాలను ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో వైస్ ఎంపీపీ ఎస్.చింతామణి, వైఎస్సార్‌సీపీ నాయకుడు నక్క భీమారావు, సర్పంచ్ టి.నారాయణ, గ్రామపెళ కనకరాజు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

ఇచ్ఛాపురం రూరల్: మండలంలోని అయ్యవారిపేట గ్రామానికి చెందిన దల్లి రుద్రశేఖర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయాలపాలయ్యాడు. అతని ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే కావడంతో ఈదుపురం గ్రామానికి చెందిన డిఫెన్స్ సర్వీస్ అసోసియేషన్ సభ్యులు అండగా నిలిచారు. రూ.10 వేల ఆర్థిక సాయాన్ని బుధవారం అందజేశారు. ఎ.ఈశ్వరరావు, డి.నారాయణ, డి.ధర్మరాజు, డి.లింగరాజు, ఎం.కేశవరావు, బి.బాలకృష్ణ పాల్గొన్నారు.

ఆలోచింపజేసిన 'విద్యార్థి మేలుకో'

కంచిలి: ప్రస్తుత సమాజంలో విద్యార్థులు ఎలా నడుచుకోవాలో తెలియజేసేందుకు విద్యాశాఖ ద్వారా బి.లోకనాథం బుర్రకథ బృందం మండలంలోని మకరాంపురం జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో 'విద్యార్థి మేలుకో..' బుర్రకథను బుధవారం ప్రదర్శన చేసింది. దీనిలో భాగంగా విద్యార్థులకు విద్య గొప్పతనం, గురువులు, పెద్దలు, తల్లిదండ్రుల గొప్పతనం, ఆడపిల్లల నడవడిక, సెల్‌ఫోన్ వినియోగం–అనర్థాలపై వివరించారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని భావిస్తున్నామని హెచ్ఎం మల్లేశ్వరరావు పేర్కొన్నారు. అనంతరం బుర్రకథ బృందాన్ని అభినందించారు.

అభివృద్ధి పనుల పరిశీలన

వజ్రపుకొత్తూరు: మండలంలోని పాతటెక్కలి గ్రామంలో గడపగడపకూ నిధులతో జరుగుతున్న అభివృద్ధి పనులను సర్పంచ్ తుంగాన సుశీల బుధవారం పర్యవేక్షించారు. పనులను నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పక్కాగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఇంజినీరింగ్ అసిస్టెంట్ శ్రీకాంత్ ఉన్నారు.

నేడు ఉపాధి పనులపై ఆడిట్

పలాస: స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో గురువారం ఉదయం 10గంటలకు ఉపాధి హామీ పథకం పనుల ఆడిట్ తుది నివేదికను ఇవ్వనున్నట్లు ఎంపీడీవో ఎస్.రమేష్‌నాయుడు బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. కార్యక్రమానికి సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరవ్వాలని కోరారు.

గ్రామాల్లో సర్వే

ఇచ్ఛాపురం రూరల్: జగనన్న భూహక్కు పథకంలో భాగంగా ఇప్పటివరకు డ్రోన్ సర్వే చేసిన గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సచివాలయం సిబ్బందితో స్వమిత్వ సర్వే చేయిస్తున్నట్లు ఎంపీడీవో కె.రామారావు తెలిపారు. బుధవారం తేలుకుంచి పంచాయతీలో కార్యదర్శి బి.విజయలక్ష్మీ స్వమిత్వ సర్వేలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మహిళా పోలీస్ భారతీ రౌళో, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

తిరువీధి రథం వితరణ

కోటబొమ్మాళి: స్థానిక రెడ్డిక వీధిలోనున్న స్వయంభు మల్లేశ్వరస్వా మి ఆలయాని కి తిరువీధి రథాన్ని గ్రామానికి చెందిన తంగుడు అప్పారావు కుటుంబసభ్యులు ఆలయ అర్చకుడు పెద్దపా టి లక్ష్మణస్వామికి బుధవారం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో వీవీ సూర్యనారాయణ పాల్గొన్నారు.

ప్లాంక్‌ల పంపిణీ

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి కాశీబుగ్గ ప్రభుత్వ బాలసదనం వసతి గృహంలో ఉంటున్న 28 మంది చిన్నారులకు పరీక్ష ప్లాంక్‌లను దాతలు బుధవారం అందించారు. పలాస సత్యసాయి మందిరం భక్తులైన విద్యార్థులు వారి పాకెట్ మనీతో ప్లాంక్‌లను కొనుగోలు చేసి అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రీతీ చౌదరి, అసిస్టెంట్ మేనేజర్ అనుదీప్ పాల్గొన్నారు.



సంతబొమ్మాళి: చెట్లతాండ్రలో లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుంటున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్



కాశీబుగ్గ: మంకినమ్మకు పూజలు చేస్తున్న మంత్రి అప్పలరాజు దంపతులు



కవిటి: లొల్లపుట్టుగలో జెడ్పీ చైర్‌పర్సన్ విజయకు వేదాశీర్వచనం అందజేస్తున్న అర్చకస్వామి

భక్తిశ్రద్ధలతో పూజలు



కవిటి: బెజ్జిపుట్టుగలో పూజలందుకుంటున్న చక్రధర పెరుమాళ్లస్వామి

భీష్మ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఇచ్ఛాపురం, టెక్కలి, పలాస నియోజకవర్గాల్లోని ఆలయాల్లో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువజాము నుంచే భక్తులంతా దర్శనాలకు బారులుతీరారు. భజనా కార్యక్రమాలు, హోమం, అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. – సాక్షి నెట్‌వర్క్



టెక్కలి: లక్ష్మీ నృసింహస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు



ఇచ్ఛాపురం: ప్రత్యేక పూజలందుకుంటున్న వేంకటేశ్వరస్వామి



టెక్కలి: పాండవుల మెట్టపై అన్నదానం చేపడుతున్న దృశ్యం



సోంపేట: కురాస్వామి దర్శనానికి క్యూలో ఉన్న భక్తులు



సోంపేట: బెంకిలిలో విశ్వ కల్యాణ యజ్ఞం నిర్వహిస్తున్న దృశ్యం



కాశీబుగ్గ: నెమలికొండపై దర్శనానికి వేచివున్న భక్తులు



టెక్కలి: పాండవుల మెట్టపై పూజలు చేస్తున్న భక్తులు



టెక్కలి: పాండవుల మెట్టపై వేచివున్న భక్తులు



వజ్రపుకొత్తూరు: పాత టెక్కలిలో బారులుతీరిన భక్తులు

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్
- తలగానపేటలో గడప గడపకూ మన ప్రభుత్వం



లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్

కోటబొమ్మాళి: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అర్హులందరికీ నిష్పక్షపాతంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్నట్లు ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ తెలియజేశారు. మండలంలోని లఖందిడ్డి-2 సచివాలయం పరిధి తలగానపేట గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. స్థానికుల సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చాణిక్య, వీఆర్వో సూర్యనారాయణ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వై.జ్యోషితారాణి, పీఏసీఎస్ అధ్యక్షుడు బాడాన మురళీధర్, వైస్ ఎంపీపీ దుక్క రోజారాణి, సచివాలయ కన్వీనర్ల మండల ఇన్‌చార్జి జి.నాగభూషణరావు, మండల కో–ఆప్షన్ మెంబర్ షేక్ రంజాన్‌రాజు, ఎంపీటీసీ చుక్క లోకనాథం, సర్పంచ్‌లు బమ్మిడి గణపతి, నూక సత్యరాజ్, కాల్ల సంజీవరావు, సుంకరి జనార్ధన, ఎస్వీ రమణ, బొడ్డు వెంకటరమణ, బలగ సూర్యారావు, మొజ్జాడ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వారం రోజుల్లోనే కిడ్నీ రోగులకు పింఛన్



సింహాచలంకు పింఛన్ అందజేస్తున్న దృశ్యం

వజ్రపుకొత్తూరు: గత ప్రభుత్వాల్లో పింఛన్ రావాలంటే నానా ప్రయాసలు పడాల్సిన పరిస్థితి ఉండేది. కానీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అర్హత ఉంటే చాలు వెంటనే పింఛన్ మంజూరు అవుతోంది. మండలంలోని అమలపాడు గ్రామంలో ఇద్దరు కిడ్నీ రోగులకు వారం రోజుల్లోనే రూ.10 వేలు పింఛన్ మంజూరైంది. వారం రోజుల క్రితం అమలపాడులో జరిగిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో తమకు పింఛన్ మంజూరు చేయాలని డయాలసిస్ చేసుకుంటున్న కిడ్నీ వ్యాధిగ్రస్తులు దున్న సింహాచలం, కర్ని రాజేశ్వరిలు మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజుకు మొర పెట్టుకున్నారు. వెంటనే మంత్రి అప్పలరాజు డీఎంహెచ్‌వోతో మాట్లాడి చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేయడంతో ఈనెల వారిద్దరికీ పింఛన్ మంజూరయ్యింది. పింఛన్‌ను సర్పంచ్ దున్న రత్నంబాలరాజు ఆధ్వర్యంలో బుధవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ డి.ఢిల్లీరావు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

అలరించిన సంగీత స్వర మాధురి



సతీష్‌కుమార్ మృదంగ విన్యాస ప్రదర్శన దృశ్యం

కవిటి: మండలంలోని చండిపుట్టుగలో చెన్నైకు చెందిన కళాకారుడు పత్రి సతీష్‌కుమార్ బృందం బుధవారం నిర్వహించిన శాస్త్రీయ సంగీత స్వరలయ మాధురి సంగీత ప్రియులను అలరించింది. త్యాగరాజ, అన్నమాచార్య కీర్తనలు, వర్ణాలతో సాగిన కచేరీకి సంగీత ప్రియులు ముగ్ధులయ్యారు. వయోలిన్‌తో మావుడూరి సత్యనారాయణశర్మ, పత్రి సతీష్‌కుమార్ మృదంగ లయ విన్యాసం అబ్బురపరిచింది. అనంతరం పత్రి సతీష్‌కుమార్ శిష్యుడు గొనప లక్ష్మణమూర్తి గురువు సతీష్‌కుమార్‌కు పాద పూజ చేసి సత్కరించారు.

ఎస్‌ఐగా మహ్మద్ అలీ

కోటబొమ్మాళి: స్థానిక పోలీసుస్టేషన్ ఎస్‌ఐగా కె.మహ్మద్ అలీని నియమిస్తూ ఎస్పీ జీఆర్ రాధిక బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన ప్రస్తుతం సంతబొమ్మాళి మండలంలోని నౌపడా ఎస్‌ఐగా పని చేస్తున్నారు. ప్రస్తుతం ఇక్కడ ఎస్‌ఐగా పనిచేస్తున్న షేక్ ఖాదర్ బాషాను శ్రీకాకుళం వీఆర్‌కు బదిలీ చేశారు. అలాగే ప్రస్తుతం శ్రీకాకుళం వీఆర్‌లో పనిచేస్తున్న బి.లావణ్యను నౌపడా ఎస్‌ఐగా నియమించినట్లు పేర్కొన్నారు.

● శభాష్ వలంటీర్ ప్రశాంతి



ముఖ్యమంత్రి ఆశయ సాధనకు అనుగుణంగా వలంటీర్లు అంకితభావంతో అత్యుత్తమ సేవలందిస్తూ ప్రశంసలు పొందుతున్నారు. ఇదివరకు ఇతర ప్రాంతాలకు, ఆస్పత్రులకు వెళ్లి పింఛన్ అందజేసి కొంతమంది పెద్ద మనసు చాటుకున్నారు. అయితే మండలంలోని పెద్దబొడ్డపాడు గ్రామ సచివాలయం పరిధిలోని సీతాపురం గ్రామానికి చెందిన వలంటీర్ కె.ప్రశాంతి లబ్ధిదారు కష్టాల్లో ఉందని తెలిసి, ఎక్కడుందో తెలియకపోయినా వెతుక్కుంటూ వెళ్లి మరీ పింఛన్ అందజేసింది. గ్రామానికి చెందిన పింఛన్ లబ్ధిదారు కోటి పార్వతిని కుటుంబ సభ్యులు ఆదరించకపోవడంతో కాశీబుగ్గ, పలాస జంట పట్టణాల్లో సంచరిస్తోంది. విషయం తెలియడంతో ఈనెల పింఛన్‌ను పార్వతికి ఎలాగైనా అందించాలనే లక్ష్యంతో జంట పట్టణాల్లో గాలించింది. చివరికి యువకుడు ఎం. విశంబర్ సాయంతో కాశీబుగ్గ బస్టాండ్ వద్ద ఆచూకీ గుర్తించి పింఛన్ అందజేసింది. దీంతో పార్వతి ఆనందం వ్యక్తం చేసింది.

– వజ్రపుకొత్తూరు రూరల్

కార్యకర్తలే పార్టీకి వెన్నెముక

- ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్
- టెక్కలిలో వైఎస్సార్‌సీపీ కార్యాలయం ప్రారంభం



కార్యకర్తలతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్

టెక్కలి: కార్యకర్తలే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి వెన్నెముక అని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. టెక్కలి జగతిమెట్ట సమీపంలో వైఎస్సార్‌సీపీ కార్యాలయాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో శ్రమిస్తే సులభంగా విజయం సాధించగలమన్నారు. టెక్కలి నియోజకవర్గంలో టీడీపీని భూస్థాపితం చేసేందుకు ప్రతీ కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని కోరారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనపై ప్రజలంతా ఎంతో విశ్వాసంతో ఉన్నారని పేర్కొన్నారు. నియోజకవర్గంలో నిర్వహిస్తున్న గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా నవరత్నాల పథకాలు అందుకున్న ప్రతీ కుటుంబం ఎంతో సంతోషంగా ఆదరిస్తున్నారని వెల్లడించారు. నియోజకవర్గంలో కేవలం రిగ్గింగ్‌తో ఇప్పటివరకు ఎమ్మెల్యేగా గెలుస్తున్న అచ్చెన్నాయుడుకు ఈసారి చెక్ తప్పదన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు చింతాడ మంజు, టెక్కలి ఎంపీపీ ఎ.సరోజనమ్మ, సర్పంచ్ జి.సుజాత, సంతబొమ్మాళి జెడ్పీటీసీ పాల వసంత్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్‌పర్సన్‌లు పి.జనకమోహన్‌రావు, కె.గోవింద్, మాజీ ఎంపీపీ టి.జానకిరామయ్య, నాయకులు చింతాడ గణపతి, యర్ర చక్రవర్తి, ఎం.అప్పారావు, బి.మోహన్‌రెడ్డి, పి.రవికుమార్‌రెడ్డి, వై.మన్మథరావు, కె.ధర్మారావు, జె.జయరాం, ఎస్.మోహన్, ఎన్.సాబతో, పి.రామకృష్ణ, ఎం.నాగభూషణ్, కె.అజయ్, ఎన్.సత్యరాజ్, ఎస్.జనార్ధన్, ఎం.భాస్కర్‌రెడ్డి, డి.కృష్ణ, పి.హేమలత, ఎ.కల్యాణి, వర్తక సంఘం అధ్యక్షుడు వి.గోవిందరాజు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

టెక్కలి: దమర గ్రామం సమీపంలో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఒడిశా రాష్ట్రం రాయఘడకు చెందిన కారుణ్య గోవింద బెహరా, మనోజ్ బెహరాలు సంతబొమ్మాళిలో ఒక శుభకార్యానికి హాజరవ్వడానికి ద్విచక్ర వాహనంపై వస్తుండగా దమర వద్ద వాహనం అదుపు తప్పింది. ప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను టెక్కలి జిల్లా ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం జిల్లా కేంద్రానికి తరలించారు. ఘటనపై టెక్కలి పోలీసులు కేసు నమోదు చేశారు.

పరీక్షా కేంద్రం ఏర్పాటుకు పరిశీలన



విద్యార్థినులతో మాట్లాడుతున్న పరిశీలనాధికారి శరత్‌బాబు

మందస: మండలంలో భైరిసారంగపురం పంచాయతీ రాధాకృష్ణపురం గ్రామం సమీపంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల/జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రం ఏర్పాటుకు గల అర్హతలను అధికార బృందం బుధవారం పరిశీలించింది. మందస ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ చింతాడ శరత్‌బాబు ఆధ్వర్యంలో అధికారులు గురుకులంలో పర్యటించి, మౌలిక సదుపాయాలు, తరగతి గదులు, వెంటి లేషన్, సీసీ కెమెరాలు, ఫర్నీచర్ తదితర వాటిని పరిశీలించారు. అనంతరం విద్యార్థినులతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆర్.సుభాషిని, సిగిలిపెల్లి వరలక్ష్మి, కూర్మాపు వెంకటరావు, రమణబాబు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా...

శతశాతం పనులు చేపట్టాలి

కంచిలి: మండలవ్యాప్తంగా అన్ని పంచాయతీల్లో శతశాతం ఉపాధి హామీ పనులను చేపట్టాలని ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఉపాధి క్షేత్ర సహాయకులతో సమీక్ష సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. సమావేశంలో ఎంపీడీవో చల్లా శ్రీనివాసరెడ్డి, ఉపాధి హామీ ఏపీవో జి.ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

మండలంలోని బొగాబెణి పంచాయతీ పరిధి జెన్నాగాయి గ్రామానికి చెందిన గణప భీమయ్య, గుమ్మడి అబ్బాయిలు ఇటీవల మృతిచెందారు. దీంతో వీరి కుటుంబాలను ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి బుధవారం పరామర్శించారు. ఆయనతో పాటు మండల పార్టీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు గుమ్మడి రామదాసు, సర్పంచ్ గణప సింహాచలం, దుర్గాసి ధర్మారావు తదతరులు ఉన్నారు.

కొలువుదీరిన ఏఎంసీ పాలకవర్గం

కవిటి: ఇచ్ఛాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం బుధవారం కొలువుదీరింది. నూతలపాటి బాబూరావు చైర్మన్‌గా, వైస్ చైర్మన్‌గా యలమంచి నీలయ్య, పాలకవర్గ సభ్యులు బాధ్యతలు చేపట్టారు. కార్యక్రమంలో కవిటి ఎంపీపీ కడియాల పద్మ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కడియాల ప్రకాష్, డీసీఎంఎస్ చైర్మన్ సల్లా సుగుణ, కవిటి పీఏసీఎస్ చైర్మన్ దేవరాజ్‌సాహూ, పాలకవర్గ సభ్యుడు సల్ల దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల నిర్మాణానికి శంకుస్థాపన

వజ్రపుకొత్తూరు: మండలంలోని ఉద్దానం రామకృష్ణాపురం గ్రామంలో కాశీవిశ్వేశ్వర స్వామి, లక్ష్మీ సమేత పాండురంగ విఠవిశ్వేశ్వర స్వామి ఆలయాల నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన చేశారు. సుమారు రూ.80 లక్షలతో నిర్మాణాలు చేపడుతున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో సర్పంచ్ చింత పద్మావతి, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యం

వజ్రపుకొత్తూరు రూరల్: గ్రామాల అభివృద్ధే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ ఉప్పరపల్లి నీలవేణి అన్నారు. మండలంలోని పల్లిసారథిలో శివాలయం రోడ్డుకు బుధవారం ఆమె శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్, సర్పంచ్ పోతనపల్లి కుసుమ, ఉప సర్పంచ్ దివాకర్, మాజీ సర్పంచ్ లలిత తదితరులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ చైర్మన్లకు సన్మానం

నందిగాం: మండలంలోని లట్టిగాం, దిమిలాడ పీఏసీఎస్‌లకు మరోసారి చైర్మన్లుగా నియామకమైన కురమాన బాలకృష్ణారావు, సర్లాన బైరాగిలను, అలాగే సభ్యులు రట్టి నాగరాజు, బుడ్డ జోగారావులను స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో చింతాడ శ్రీనివాసరావు, ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి ఆధ్వర్యంలో పలువురు నాయకులు, సర్పంచ్‌లు బుధవారం సన్మానించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వసంత్‌కుమార్, చిన్ని జోగారావు, రేగల కూర్మారావు, అంబోడి విష్ణు, తమిరె రాజు, కొల్లి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

ఇచ్ఛాపురం రూరల్: మండలంలోని కొత్త శాసనాం ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఎంపీపీ బోర పుష్ప బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న గోరుముద్ద మెనూ తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కారంగి త్రినాథ్‌రెడ్డి, మండల విద్యాశాఖాధికారి కురమాన అప్పారావు, హెచ్ఎం ఎ.చిరంజీవిరావు పాల్గొన్నారు.

హెల్మెట్ ధరించాలి

కంచిలి: ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఎస్ఐ ఎస్.చిరంజీవి సూచించారు. మండల కేంద్రంలోని రైల్వేస్టేషన్ ఆవరణలో బుధవారం రాత్రి హెల్మెట్ ధారణకు సంబంధించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

పేకాట శిబిరంపై పోలీసుల దాడి

టెక్కలి: టెక్కలి మండలం భగవాన్‌పురం సమీపంలోని తోటల్లో బుధవారం పేకాట ఆడుతున్న కొంతమంది వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.17,740లు స్వాధీనం చేసుకొని, ఆరుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఎల్.రామకృష్ణ పేర్కొన్నారు.